PRAMUKHANDHRA

*22nd Year of Publication*

We carry the news and views of Telugus

# ప్రముఖాంధ్ర

సంపాదకుడు
గోటేటి శ్రీరామారావు


₹15

జూలై 2016



THE ONE AND ONLY TELUGU MAGAZINE CIRCULATED IN USA, UK, CANADA,
GERMANY, AUSTRALIA, MAURITIUS, SOUTH AFRICA, UAE, KUWAIT, SINGAPORE, MALAYSIA & ALL OVER INDIA

# త్యాగరాజస్వామివారి 250వ జయంతి



ఇప్పటి ప్రముఖ వాగ్గేయకారులందరూ త్యాగరాజస్వామికి ఎంతో ఋణపడివుండాలి ,వారి సమస్థ ఐశ్వర్యం ఆయనిచ్చినదే, బిరుదములు, విదేశియానములు ఆయన చలవే. ఆ త్యాగయ్య 250వ జయంతి ఈ సంవత్సరం, ఒక్కరూ పట్టించుకున్నట్టు లేదు , ఆ ప్రస్తావన ఎవరూ చెయ్యలేదు.

మొన్న అహమదాబాదు నుండి ఫోను చేస్తూ రాష్ట్రేతర తెలుగు సమాఖ్య అధ్యక్షులు ప్రసాద్ గారు ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ, ఈ కార్యక్రమాన్ని ఘనంగా చెయ్యాలని, తమిళనాడు లోని హోసూరు లో చెయ్యటానికి ప్రయత్నిస్తున్నానని చెప్పారు.

“నిధి చాల సుఖమా, రాముని సన్నిధి సుఖమా” అంటే నాకు రాముని సన్నిధే కావాలన్న గొప్పవారు త్యాగయ్య ,అందుకే శ్రీ శ్రీరామచంద్రమూర్తి స్వయంగా తన పరివారంతో వచ్చి త్యాగయ్య గానామృతానికి పరవసుడయ్యారంటారు , మరి ఇప్పుడో ఆయన కీర్తనలు పాడుతున్న చాలామంది ‘నిధి’ చాల సుఖం అంటున్నారు, అది తప్పనను కాని ఆ మహానుభావుడికి చేసే చిన్నపాటి కార్యక్రమాలకు తమకు తోచిన సహాయం చెయ్యడం సముచితం.